బోధన్ పట్టణంలోని 24వ వార్డులో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఆయేషా ఫాతిమా, మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు

ఆర్మూర్ మండలం పిప్రిలో చీరలను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రతి పండుగకూ కేసీఆర్ సర్కారు ప్రాధాన్యత

- ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా
- జిల్లాలో కొనసాగుతున్న బతుకమ్మ చీరల పంపిణీ

శక్కర్‌నగర్, అక్టోబర్ 7: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రతి పండుగకూ ప్రాధాన్యత ఇస్తున్నారని, అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా సహకరిస్తోందని బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ సతీమణి, ఆయేషా వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఆయేషా ఫాతిమా అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని 24, 18, 8 తదితర వార్డుల్లో ఆమె తెలంగాణ ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వాలు ప్రజాసమస్యలను విస్మరించాయని, ఏండ్ల కాలంగా చేపట్టని అభివృద్ధిని సీఎం కేసీఆర్ చేపడుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాండ్ల రవీందర్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్, కౌన్సిలర్ సుధారాణి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బెంజర్ గంగారాం, 4వ వార్డు కౌన్సిలర్ డేగావత్ ధూప్‌సింగ్ నాయక్, పలువురు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో ..

ఆర్మూర్, అక్టోబర్7: మండలంలోని పిప్రి గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ సోమ హేమంత్‌రెడ్డి పంపిణీ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్‌లో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్న పంపిణీ చేశారు. మామిడిపల్లిలో కౌన్సిలర్ ఆకుల రాము బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.

మాక్లూర్ మండలంలో..

మాక్లూర్, అక్టోబర్ 7: మండలంలోని వేణుకిసాన్‌నగర్ తండా, గాలిబ్‌నగర్, గంగరమంద గ్రామాల్లో సర్పంచులు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. సర్పంచులు రమేశ్ నాయక్, అనుగు గంగాధర్, గంగాధర్, ఉపసర్పంచ్ గంగాధర్‌నాయక్, యాకుబ్, ఐకేపీ మహిళలు పాల్గొన్నారు.

నందిపేట్ మండంలో..

నందిపేట్, అక్టోబర్7: మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బతుకమ్మ చీరలను సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు కార్యదర్శులు పంపిణీ చేశారు.

నవీపేట మండలంలో..

నవీపేట, అక్టోబర్ 7: మండలంలోని మద్దేపల్లి గ్రామంలో సర్పంచ్ రేణుక చీరలను పంపిణీ చేశారు.

సిరికొండ, చింతకుంటలో...

సిరికొండ/ మోస్రా (చందూర్), అక్టోబర్ 7 : సిరికొండ మండల కేంద్రంలో మహిళలకు బతుకమ్మ చీరలను సర్పంచ్ ఎన్నం రాజిరెడ్డి పంపిణీ చేశారు.

మోస్రా మండలంలోని చింతకుంటలో సర్పంచ్ విమలా లింగయ్య స్థానిక నాయకులతో కలిసి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగుల స్వామి, వంగ సాయాగౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిరికొండలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ ఎన్నం రాజారెడ్డి

మోస్రా మండలం చింతకుంటలో చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ విమలాలింగయ్య

విధుల్లో చేరిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు

రుద్రూర్, అక్టోబర్ 7 : మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు విధుల్లో చేరారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఇటీవల సమ్మె చేపట్టారు. దీంతో పౌష్టికాహార సరుకుల సరఫరా నిలిచిపోగా.. బాలింతలు, గర్భిణులకు శనివారం అందజేశారు. 15 రోజుల నుంచి పెండింగ్‌లో ఉన్న బియ్యం, గుడ్లు, నూనె, పప్పులు, బాలామృతం తదితర పదార్థాలను అందజేశారు.

విఠలేశ్వరాలయంలో చేదార్థి

రుద్రూర్, అక్టోబర్ 7 : మండల కేంద్రంలోని విఠలేశ్వరాలయంలో చేదార్థి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సార్వజనిక్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు. ప్రతి ఏడాది వినాయక నిమజ్జనం అనంతరం గణేశ్ మండపాల నిర్వాహకుల ఆధ్వర్యంలో చేదార్థి కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులందరికీ అన్నదానం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గణేశ్ మండపాల అధ్యక్షుడు చిదుర వీరేశం, ఉపాధ్యక్షుడు కౌలాస్ గంగాధర్, కార్యదర్శి వేముల గజేందర్, సభ్యులు మోత్కూరి నారాయణ, గణేశ్, నర్సయ్య, లాలేందర్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌గా ఎంపికైన యువతకు సన్మానం

కానిస్టేబుల్‌గా ఎంపికైన యువతను సన్మానిస్తున్న ఎస్సై రాజశేఖర్

కమ్మర్‌పల్లి, అక్టోబర్ 7: మండలంలో నూతనంగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులను శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాజశేఖర్ సన్మానించారు. ఎస్సై మాట్లాడుతూ పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించిన విధంగానే ఉద్యోగ కర్తవ్య నిర్వహణలో క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు.

లైసెన్సు, హెల్మెట్ల వితరణ విలువైన సేవ

కమ్మర్‌పల్లి, అక్టోబర్ 7: మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి నియోజకవర్గ యువతకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సు, హెల్మెట్ అందించడం ఎంతో విలువైన సేవ అని బీఆర్ఎస్ బషీరాబాద్ నాయకులు అన్నారు. మంత్రి అందజేసిన డ్రైవింగ్ లైసెన్సులు, హెల్మెట్లను శనివారం యువకులకు వారు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సక్కారం అశోక్, బీఆర్ఎస్ మండలప్రధాన కార్యదర్శి ఏనుగు గంగారెడ్డి, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి బోడ దేవేందర్, ఉప సర్పంచ్ విక్రమ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బైకాన్ మహేశ్, యూత్ అధ్యక్షుడు పెద్ది దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నవీపేట,అక్టోబర్7: మండల కేంద్రానికి చెందిన సవితకు రూ.20వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును శనివారం ఎంపీటీసీ మీనా నవీన్‌రాజ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు లోకం నర్సయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బి.సూరిబాబు అందజేశారు. ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ అమేర్ సహకారంతో మంజూరైన చెక్కును బీఆర్ఎస్ నాయకులు బాధితురాలి ఇంటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కరిపె మల్లేశ్, బీఆర్ఎస్ మహిళా నాయకులు ఆడెపు అంజలి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి దిశానిర్దేశం

నాయకులకు సూచనలు చేస్తున్న జీవన్‌రెడ్డి

ఆర్మూర్, అక్టోబర్7 ; తెలంగాణ ప్రభుత్వ అందిస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను గ్రామాలు, కాలనీల్లో ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకేళ్లాలని ఆర్మూర్ ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు శనివారం దశానిర్దేశం చేశారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ లోని తన నివాసంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో జీవన్‌రెడ్డి ముచ్చటించారు. సంక్షేమ పథకాలు అందని ఇండ్లు లేవని, అభివృద్ధి జరగని గ్రామం లేదని అన్నారు. గ్రామాలు, కాలనీలకు వచ్చి ఇతర పార్టీలు బీఆర్ఎస్‌పై చేసే తప్పుడు ఆరోపణలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

నేడు పలుగుట్టపై స్వర్ణామృతం పంపిణీ

నందిపేట్, అక్టోబర్ 7: మండల కేంద్రంలోని కేదారేశ్వర ఆశ్రమం(పలుగుట్ట)పై ఆదివారం స్వర్ణామృతం పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతినెలా మాదిరిగానే ఈ నెల కూడా పంపిణీ చేస్తున్నామని, యేడాది నుంచి 15 ఏండ్ల లోపు వయస్సున్న పిల్లలకు స్వర్ణామృతం పంపిణీ చేస్తామని ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు మహరాజ్ తెలిపారు.

రైతులకు రుణాల పంపిణీ

రుణాలను అందజేస్తున్న చైర్మన్ మహిపాల్

ఆర్మూర్, అక్టోబర్7: గోవింద్‌పేట్ పీఏసీఎస్‌లో రుణమాఫీ పొందిన 50మంది రైతులకు తిరిగి కొత్త రుణాలు మంజూరు కావడంతో ఇటీవల సొసైటీలో కొత్తగా చేరిన 13 మంది రైతులను కలుపుకొని మొత్తం 63మంది రైతులకు రూ .48లక్షల 75వేల 500 రుణాలను సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్ శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ తూర్పు రాజన్న, డైరెక్టర్లు కాశిరెడ్డి శ్రావణ్, దార్ల గంగారాం, గోపాసి గంగు, నల్లూరి రమేశ్, ఎర్రం వంశీ, లక్కారం సాగర్, కొండ గంగాధర్, లక్కారం నర్సింహులు, సొసైటీ సీఈవో రమేశ్ పాల్గొన్నారు.

కేసీసీ లోన్స్‌కు దరఖాస్తులు చేసుకోవాలి

మోర్తాడ్, అక్టోబర్ 7: ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకల కొనుగోలుకు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పశుసంవర్ధకశాఖ తరపున రుణాలు అందిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి రాజశేఖర్ శనివారం తెలిపారు. రుణాల కోసం దరఖాస్తులు మండల కేంద్రంలోని పశువైద్యశాలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. రూ.1.60లక్షల రుణం వస్తుందని తెలిపారు.

మినీ వాటర్‌ట్యాంక్ పనులు ప్రారంభం

మినీ వాటర్‌ట్యాంక్ పనులను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వేల్పూర్, అక్టోబర్ 7 : మండల కేంద్రంలో శనివారం మంత్రి ప్రశాంత్ రెడ్డి సహకారంతో ముదిరాజ్ కాలనీలో మినీ వాటర్‌ట్యాంక్, ముస్లిం కాలనీలో డ్రైనేజీ పనులను బీఆర్ఎస్ నాయకులు శనివారం ప్రారంభించారు. ఆర్టీఏ సభ్యుడు రేగుల్ల రాములు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటుతోనే పల్లెలు, స్థానిక సంస్థలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరుకు చేయించిన మంత్రి ప్రశాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ రేగుల్ల రాములు, ఎంపీటీసీ మొండి మహేశ్ సర్పంచ్ తీగెల రాధామోహన్, ఉపసర్పంచ్ పిట్ల సత్యం, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బబ్బురు ప్రతాప్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ నోముల రవీందర్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ అజీస్‌బాయి, నాయకులు వెంకటేశ్‌గౌడ్, మోహన్‌దాస్, బాలకిషన్, పసుల మహేశ్, వెంకటేశ్, మోతె నాగేశ్, రాజేశ్, కుండల కిషన్, వెంకటేశ్ పాల్గొన్నారు.